శ్రీ ఆపదుద్ధారక హనుమత్ స్తోత్రం

-భావార్థముతో-


శ్రీరస్తు

శుభమస్తు

"విభీషణ కృత"



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



శ్రీ ఆపదుద్ధారక హనుమత్ స్తోత్రం

- భావార్థముతో -

ఓం అస్య శ్రీ ఆపదుద్ధారక హనుమత్ స్తోత్ర మహామంత్ర కవచస్య, విభీషణ ఋషిః, హనుమాన్ దేవతా, సర్వాపదుద్ధారక శ్రీ హనుమత్ప్రసాదేన మమ సర్వాపన్నివృత్త్యర్థే, సర్వకార్యాను కూల్య సిద్ధ్యర్థే జపే వినియోగః॥

ధ్యానం:

01. వామే కరే వైరి(భిదాం)భీతం వహన్తం
శైలం పరే శృంఖల హారిటంకమ్।
దధానమచ్ఛచ్ఛ వియజ్ఞసూత్రం
భజే జ్వలత్కుండల మాంజనేయమ్॥

కుడిచేత శత్రువులను చీల్చు ఆయుధమును, మరొక చేత సంకెళ్లను తొలగించు టంకమును ధరించినవాడు, స్వచ్ఛమైన కాంతితో కూడిన యజ్ఞోపవీతమును ధరించిన వాడు, ప్రకాశించు కర్ణకుండలములు కల్గినవాడు యైన ఆంజనేయుని సేవింతును.

02. సంవీతకౌపీన ముదంచితాంగులిం
సముజ్జ్వల న్మౌంజిమథోప వీతినం।
సకుండలం లంబిశిఖా సమావృతం
తమాంజనేయం శరణం ప్రపద్యే॥

చుట్టబడిన కటి వస్త్రము కలవాడు, పూజనీయమైన వ్రేళ్ళు కలవాడు, ప్రకాశించు మొలత్రాడు, యజ్ఞోపవీతము కలవాడు, వ్రేలాడు చెవి ప్రోగులతో కూడిన వెంట్రుకలు కలవాడు అయిన ఆంజనేయుని శరణు పొందెదను.

03. ఆపన్నాఖిల లోకార్తిహారిణే శ్రీహనూమతే।
అకస్మాదా గతోత్పాత నాశనాయ నమో నమః॥

అఖిల లోకుల ఆర్తిని, ఆపదలను హరించేవాడు, అకస్మాత్తుగ కలుగు ఉత్పాతములను నశింపచేయువాడు, హనుమంతుడు అయిన నీకు నా నమస్కారం.

04. సీతావియుక్త శ్రీరామ శోకదుఃఖ భయాపహా।
తాపత్రితయ సంహారిన్ ఆంజనేయ నమోఽస్తుతే॥

సీతా వియోగముచే శ్రీరామునకు కలిగిన దుఃఖమును, భయమును హరించినవాడు, తాపత్రయమును హరించు ఆంజనేయా! నీకు నా నమస్కారములు.

05. ఆధివ్యాధి మహామారి గ్రహపీడాపహారిణే।
ప్రాణాపహర్త్రే దైత్యానాం రామ ప్రాణాత్మనే నమః॥

శారీరక, మానసిక వ్యాధులను, మహామారి పిశాచాదుల వలన కలుగు పీడలను తొలగించేవాడు, రాక్షసుల ప్రాణాలను హరించేవాడు అయిన ఆంజనేయా! నీకు నా నమస్కారం.

06. సంసార సాగరవర్త కర్తవ్య భ్రాన్తచేతసామ్।
శరణాగతమర్త్యానాం శరణ్యాయ నమోఽస్తుతే॥

సంసారమనే సముద్రంలో కర్తవ్యమనే సుడులలో చిక్కుకొన్న మనస్సుగల శరణాగతులైన మానవులకు శరణ్యుడైన ఆంజనేయా! నీకు నా నమస్కారం.

07. వజ్రదేహాయ కాలాగ్ని రుద్రాయామితతేజసే।
బ్రహ్మాస్త్ర స్తంభనాయాస్మై నమః శ్రీరుద్రమూర్తయే॥

వజ్రమువంటి ధృడమైన శరీరము కలవాడు, యముడనే అగ్నికి రుద్రుని వంటివాడు, అత్యంత తేజోవంతుడు, బ్రహ్మాస్త్రమునే నిలువరించినవాడు, శివుని మూర్తివంటి మూర్తికలవాడు అయిన హనుమంతునికి నానమస్కారం.

08. రామేష్టం కరుణాపూర్ణం హనూమన్తం భయాపహమ్।
శత్రునాశకరం భీమం సర్వాభీష్ట ప్రదాయకమ్॥

శ్రీరామునకు ఎంతో ఇష్టమైనవాడు, కరుణతో నిండినవాడు, భయమును తొలగించువాడు, శత్రువులను నశింపచేయువాడు, భీకర రూపము కలవాడు, అన్ని కోరికలు తీర్చువాడు అయిన హనుమంతునకు నమస్కారం.

09. కారాగృహే ప్రయాణే వా సంగ్రామే శత్రుసంకటే।
జలే స్థలే తథాకాశే వాహనేషు చతుష్పథే॥

10. గజసింహ మహావ్యాఘ్ర చోర భీషణ కాననే।
యే స్మరంతి హనూమంతం తేషాం నాస్తి విపత్ క్వచిత్॥

09,10. కారాగృహమున గాని, ప్రయాణమున గాని, యుద్ధరంగాన గాని, శత్రుబాధ కల్గినప్పుడు గాని, నీటియందున్నప్పుడు గాని, నేలమీద ఉన్నప్పుడు గాని, ఆకాశమున వాహనముల యందు చరించునప్పుడు గాని, నాలుగు వీధుల కూడలిలో, ఏనుగులు, సింహములు, పెద్దపులులతో నిండిన భయంకరమైన అడవిలో ఎక్కడైన, ఎప్పుడైన ఎవరు హనుమంతుని స్మరింతురో వారికి ఎట్టి ఆపద కలుగదు.

11. సర్వవానరముఖ్యానాం ప్రాణభూతాత్మనే నమః।
శరణ్యాయ వరేణ్యాయ వాయుపుత్రాయ తే నమః॥

వానర శ్రేష్టులందరికి ప్రాణతుల్యుడైనవాడు, శరణము నిచ్చువాడు, శ్రేష్టుడు అయిన వాయుపుత్రా! నీకు నమస్కారం.

12. ప్రదోషే వా ప్రభాతే వా యే స్మరంత్యం జనాసుతమ్।
అర్థసిద్ధిం జయం కీర్తిం ప్రాప్నువంతి న సంశయః॥

ప్రదోషకాలమున, ప్రాతః సంధ్యాకాలమున గాని ఎవరు ఆంజనేయుని స్మరింతురో వారికి ధనము, జయము, కీర్తి కలుగును. ఇందులో సందేహము లేదు.

13. జప్త్వా స్తోత్రమిదం మంత్రం ప్రతివారం పఠేన్నరః।
రాజస్థానే సభాస్థానే ప్రాప్తే వాదే లభేజ్జయమ్॥

ప్రతీ వారము ఈ స్తోత్రమును, మంత్రమును ఏ మానవుడు పఠించునో అతనికి రాజస్థానమున, సభాస్థానమున, వాదములయందు జయము కలుగును.

14. విభీషణ కృతం స్తోత్రం యః పఠేత్ ప్రయతో నరః।
సర్వాపద్భ్యః విముచ్యేత(తే) నాఽత్ర కార్యా విచారణా॥

విభీషణుడు విరచించిన ఈ స్తోత్రమును ఏ మానవుడు పవిత్రుడై, శుద్ధుడై పఠించునో అతడు అన్ని ఆపదలనుండి విముక్తుడు కాగలడు. ఈ విషయమున విచారించు పనిలేదు.

మంత్రం:

15. మర్కటేశ మహోత్సాహ సర్వశోకనివారక।
శత్రూన్ సంహర మాం రక్ష శ్రియం దాపయ భో హరే॥

వానరప్రభూ! మహోత్సాహము కలవాడా! సర్వ శోకములను తొలగించువాడా! శత్రువులను సంహరించు. నన్ను రక్షించు. సంపదలను కలిగించు ఓ వానరవీరా!

ఇతి విభీషణకృతం సర్వాపదుద్ధారక శ్రీహనుమత్ స్తోత్రమ్

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)